

# ఘటికాచల క్షేత్రం

తమిళనాడులో అర్కోణానికి పశ్చిమంగా 16 కి. మీ దూరంలో సర్వతాపశమన ప్రద మయిన నారసింహ క్షేత్రం, 'ఘటికా చలం' ఉంది. అహోబల నృసింహుడు సప్తమహర్షుల తపస్సుకు ప్రసన్నుడై ఈ కొండమీద ఒక ఘడియు దర్శనమిచ్చి యోగరూపంలో వెలసిన కారణాన ఘటికా చలమని పేరు వచ్చింది. చోళరాజ వరేణ్యు డైన వరాంకుశుడు ఈ కొండపై స్వామి వారికి ఆలయం నిర్మించాడు కనుక చోళంగివరం, చోళంగర్ నామాలతో వ్యవహరింపబడుతుంది.

పర్చుకున్న ప్రకృతిలో నిటారైన కొండపైగల స్వామిని దర్శించటానికి మెట్లు నిర్మించబడినాయి. మధ్యలో యాత్రి కుల అలసటను శమింప జేయుటకు విశ్రాంతి మండపాలు, సతతఛాయా ప్రదములయిన వృక్షములు, మంచినీటి వసతి ఉన్నాయి. కొండ మొగదల గ్రామంలో స్వామివారి అర్పనార్థం తులసి మాలలు, పూజసామగ్రి లభ్యమవుతాయి. మధ్య-మధ్య కొంత అలసట తీర్చుకుంటూ దాదాపు కిలోమీటరు మెట్లు ఎక్కగలిగితే దివ్యశిల్పాలంకృతమై అలరారే ముఖ ద్వారం వస్తుంది.

గర్భగుడిలో స్వాములవారు యోగ స్వరూపంతో దర్శన మిస్తారు. స్వామివారికి అర్పించిన తులసిమాలలు భక్తుల మెడలో అలంకరించటం ఇక్కడ ఆచారం. అర్చ నాది విధానంలో అర్చకస్వాములు తీర్థాన్ని భక్తుల ముఖంమీద చల్లుతారు. నృసింహావ తారం కేవలం రాక్షససంహారార్థం ఆవేశంగా ఆవిర్భవించింది. ఆ విధంగా తీర్థం చల్లితే రాక్షస ప్రవృత్తిగల భూతప్రేత పిశాచాది బాధలు, తాపములు శమించుతాయని విశ్వాసం.

మూలవరులకు పశ్చిమంగా వేరే ఆల యంలో అమృతవల్లితాయారు ఆలయం ఉంది. ఈ అమ్మవారినే సుధా తాయారు

తమిళనాడులో ప్రసిద్ధిచెందిన నారసింహక్షేత్రం ఘటికాచలం. దీనిని తమిళులు "షోలింగర్" అంటారు. మహిమాన్వితమైన ఈ క్షేత్రంలో పెద్ద కొండ, చిన్నకొండలున్నాయి. పెద్దకొండలో శ్రీ సుధావల్లీ సహిత యోగనరసింహ స్వామి, చిన్నకొండలో శ్రీ యోగాంజనేయస్వామి వెలసివున్నారు. భక్తులెందరో ఈ క్షేత్రాన్ని దర్శించి పాపవిముక్తులవుతుంటారు.